

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు
పల్నాడు

మంగళవారం 03 ఫిబ్రవరి 2026 - పేజీలు 8


# శివయ్యా.. కరుణ చూపరేమయ్యా..!

పండుగ నాటికి ధ్యాన బుద్ధుకి మెరుగులు సాధ్యమేనా..?

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మకుటాయమానంగా నిలిచే 125 అడుగుల ధ్యానబుద్ధ ప్రాజెక్టు ఎట్టకేలకు పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తోంది. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.. చొరవతో ధ్యానబుద్ధ ప్రాజెక్టు ఆధునికీకరణ కోసం రూ. 1.85 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పర్యాటక శాఖ అధికారులు మరమ్మత్తు పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ ఆధునికీకరణ పనుల్లో భాగంగా విగ్రహానికి ఏర్పడిన రంధ్రాలను పూడ్చడంతో పాటు.. వర్షపు నీరు లోపలికి చేరకుండా పటిష్టమైన చర్యలు తీసుకోనున్నారు. ప్రాజెక్టు త్వరలోనే సరికొత్త రూపుతో భక్తులకు, పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. 125 అడుగుల ఎత్తులో ఉన్న ఈ ధ్యానబద్ధ విగ్రహ మరమ్మత్తులను వేగంగా పూర్తి చేస్తే పర్యాటకులను భక్తులను విశేషంగా అలరించే అవకాశం ఉంది.

- అమరావతిలో ఊపందుకోని శివరాత్రి ఏర్పాట్లు
- స్నానఘాట్ల వద్ద మెరుగుపడాల్సిన పారిశుధ్యం
- మొదలైన క్యూ లైన్ల ఏర్పాట్లు
- ధ్యాన బుద్ధునికి రూ. 1. 85 కోట్లతో జరుగుతున్న సుందరీకరణ
- శివరాత్రి ఉత్సవాలపై నేడు సమన్వయ కమిటీ రెండో విడత సమీక్ష -సమావేశం

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : నవ్యాంధ్ర రాజధానికి సమీపంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోన్న శ్రీ బాల చాముండేకా సమేత అమరేశ్వరాలయంలో శివరాత్రి ఏర్పాట్లు ఇంకా ఊపందుకోలేదు. స్నాన ఘాట్ ల వద్ద పారిశుధ్యం మెరుగు మెరుగుపడాల్సి ఉంది. క్యూ లైన్ లో నిర్మాణాలు, భారీ తరలి వచ్చే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించటం పై నేడు సమన్వయ కమిటీ రెండో విడత సమీక్ష -సమావేశం జరగనుంది.

## పారిశుద్ధ్యం మెరుగుపడాలి..

ఆలయ ఉత్తరం వైపు కృష్ణమ్మ పరవళ్లు, మరోవైపు ప్రాచీన చరిత్ర, బోధి ధర్మాలకు నెలవై అమరావతి విరాజుల్లుతోంది. అమరావతిలో దక్షిణ కాశీగా పిలిచే పంచారామా ప్రథమ క్షేత్రం అమరేశ్వరాలయం. ఇంత ప్రసిద్ధి చెందిన ఈ శైవ క్షేత్రానికి శివరాత్రి రోజున భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. జ్ఞాన బుద్ధ విగ్రహం నుండి భక్తులు నదిలో దిగి పుణ్యస్నానాలు ఆచరించేందుకు సాయిబాబా గుడి వరకు ఉన్న ఘాట్ల దుమ్ము,ధూళితో నిండిపోయాయి. ఇక్కడ పారిశుధ్య పనులు ప్రారంభించాల్సి ఉంది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్ల నిర్మాణాలు జరగాల్సి ఉంది.

03 పేజీ

## అంగన్వాడి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మల్లవరం-1 అంగన్వాడి కేంద్రంలో ఖాళీ ఏర్పడిన సహాయకురాలు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గ్రామస్తులై, ఏడవ తరగతి ఉత్తీర్ణులై, వయస్సు 21 - 35 సంవత్సరాల మధ్య ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను ఈనెల 9వ తేదీ లోగా ప్రత్తిపాడు తమ కార్యాలయంలో అందజేయాలని విజయలక్ష్మి కోరారు.

## పొదుపు సొమ్ముతో ఉడాయించిన ఆర్పీ

- రూ. కోట్ల రూపాయల నగదు మాయం
- ఆర్పిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన పొదుపు సభ్యులు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పొదుపు సంఘాల్లో జరుగుతున్న అక్రమాలు ఆగటం లేదు. రెక్కల కష్టంతో మహిళలు దాచుకుంటున్న సొమ్మును ఆర్పీలు, ఇతర పర్యవేక్షణ సిబ్బంది దోచుకుంటూనే ఉన్నారు. తాజాగా.. పొదుపు సంఘాల సభ్యుల దగ్గర వసూలు చేసిన నగదును బ్యాంకులో చెల్లించ కుండా ఆర్పి పరారైన వైనమిది. బాధిత మహిళల వాదన ప్రకారం నరసరావుపేట లోని చంద్రబాబు కాలనీ కి చెందిన చల్ల కోటేశ్వరి అనే మహిళ డ్వాక్రా పొదుపు సంఘాల మహిళల దగ్గర నుంచి సుమారు కోటి రూపాయల పొదుపు సొమ్ము బ్యాంకులకు చెల్లించకుండా మళ్లించారని, అలాగే కొంతమందికి మాత్రమే రుణాలు ఇచ్చి మోసం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ 3 లో

### పరిష్కరించదగిన సమస్యలు
## ఒక్కరోజులోనే పరిష్కారం

- ప్రతి సమస్యకు పరిష్కారం లబ్ధిదారునికి తెలిసే జరగాలి
- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్, కాల్ సెంటర్ కి అందే ఫిర్యాదులను కేటగిరిలుగా వేరు చేసి ఒక్కరోజులోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పరిష్కారంకు జాప్యం జరిగితే తగిన వివరాలను 3 లో

## పి.జి.ఆర్.ఎస్‌కు వినతుల వెల్లువ

- పి.జి.ఆర్.ఎస్ కు 243 వినతులు
- రెవిన్యూ క్లినిక్ కు 152 వినతులు

వివరాలు 4 లో

### నామినేట్ పదవులు ఎక్కడ?
# కూటమి నేతల్లో అసహనం

శివాలయం పాలకమండలి ఏర్పాటు కాకపోవటంపై ఆశావాహులో నిరాశ నిస్పృహలు



**పెదకాకాని మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయిన ఇంకా కొన్ని నామినేట్ పదవులు భర్తీ చేయకపోవడంపై కూటమి నాయకుల్లో విమర్శలకు తావిస్తోంది ముఖ్యంగా కొన్ని ప్రధాన ఆలయాలకు పాలక మండళ్ల ఏర్పాటు కాలేదు ప్రభుత్వం చేస్తున్న జాప్యంతో ఆశావాహుల్లో నిరాశ నిస్పృహలు పెరిగిపోతున్నాయి ప్రధాన ఆలయాలకు సైతం ఇంకా పాలకమండల్ల నియామకం కాకపోవడంతో సొంత పార్టీ నేతలే తప్పుపడుతున్నారు ముఖ్యంగా పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం పెదకాకానిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి పాలక మండలి ఏర్పాటులో తీవ్ర జాప్యం ఎందుకు జరుగుతుందో ఎవరికి అర్థం కావడం లేదు ట్రస్ట్ బోర్డు లేని లోటు కొట్టొచ్చినట్లు కనబడుతుంది ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా ఇక్కడ పాలన సాగుతుందని 3 లో



### ముందుకు నడిపించేది
## క్రమశిక్షణ మాత్రమే

- విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లవరపు సూర్యతేజ (ఐఆర్ఎంఎస్)
- విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన బాల మహోత్సవ్2కే26

వివరాలు 8 లో

# ఇది ప్రజా తిరుగుబాటు

- వైసీపీ మొసలి కన్నీరు కారుస్తుంది
- గుంటూరు జిల్లా మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ చేసిన పాపం ఎక్కడికి పోదు తిరిగి మనకే తగులుతుందనే మాట వైసిపి పార్టీకి సరిగ్గా సరిపోతుంది నాడు తాము అధికారంలో ఉన్నామని వైసిపి నాయకులు చేయని ఆకృత్యం అంటూ లేదని ప్రజా తీర్పుతో పతనమైపోయిన వైకాపా ఇప్పుడు కూడా తామే అధికారంలో ఉన్నామని భ్రమలో ఉంటూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని గుంటూరు జిల్లా మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు వైసిపి రాజకీయాల్లో నేర ప్రవృత్తిని పెంచి పోషిస్తుందన్నారు వైసిపి ధ్వంసం చేసిన వ్యవస్థలను తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి పునర్నిర్మానం చేస్తుంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు ప్రతిపక్షంలోకి వెళ్లాక కూడా వైసిపి నేతలు దూషణలకు పాల్పడుతున్నారన్నారు రోజురోజుకి వైసిపి నేర నిజస్వరూపం బయట పడుతుందని అన్నారు ప్రజలు తిరుగుబాటు చేస్తే ఏమవుతుందో ప్రస్తుతం వైసీపీ రుచి చూస్తుందని తెలిపారు అధికారం కోల్పోతే వైకాపా ఎంతటి నీచనికైనా దిగజారుతుందని తేలిపోయిందన్నారు గతంలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఇంటి మీదకి ఇదే జోగి రమేష్ 40 నుంచి 50 కార్లలో ఇనప రాడ్లు కర్రలతో జెడ్ ప్లస్ కేటగిరి భద్రత వలయంలో ఉన్న చంద్రబాబు ఇంటి మీదకి దాడికి పాల్పడ లేదా అని ప్రశ్నించారు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై జుగుప్సాకరమైన భాషతో వ్యక్తిగత హననానికి పాల్పడిన అంబటి రాంబాబును అరెస్టు చేసే సమయంలో వైకాపా మూకలే వారి కారు అద్దాలను పగలగొట్టుకొని నిప్పు పెట్టుకుని టిడిపి నాయకుల పని అని అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు గత వైసిపి పాలనలో 2021 అక్టోబర్‌లో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం పై వైసీపీ కార్యకర్తలు, నేతలు ముష్కర దాడికి తెగబడ్డారని ఆ సమయంలో కార్యాలయంపై రాళ్లు, కర్రలతో దాడి చేసి ధ్వంసం చేశారని పేర్కొన్నారు. మాచర్ల, చంద్రగిరి, నరసరావుపేట, తాడిపత్రి నియోజకవర్గాల్లో టీడీపీ కార్యకర్తలు, నాయకులపైనా, వారి ఆస్తులపైనా వైసీపీ గూండాలు వరుస దాడులకు పాల్పడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని తిరుపతిలోని మహిళా విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ నుంచి బయటకు వస్తుండగా వైసీపీ గూండాలు రాడ్లు, సుత్తులతో దాడికి పాల్పడ్డారని ఈ దాడిలో పులివర్తి నానితోపాటు, అతని సిబ్బంది గాయపడ్డారన్నారు పులివర్తి నానిని హతమార్చే ఉద్దేశంతోనే నానిపై వైసీపీ మూకలు దాడి చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో విష సంస్కృతికి నాంది పలికిన వైకాపా ఇలాంటి దుర్మార్గాలు అరాచకాలు ఎన్నో చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ నాయకులు నేడు టిడిపి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అని దర్శి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రిపై నీచమైన అభ్యంతరకరమైన మాటలు మాట్లాడిన అంబటి రాంబాబును పార్టీ నుండి సస్పెండ్ చేయకపోగా అతనికి మద్దతు పలుకుతున్న జగన్ అండ్ కో పార్టీ సిగ్గుపడాలని అన్నారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసిపి ముష్కరమూకలు దాడికి తెగబట్టడానికి ముఖ్య కారణం.నాటి ప్రభుత్వ హయాంలో గంజాయి, మత్తుపదార్థాలపై అధినేత చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పోరాటం సాగిస్తున్న వేళ తమ బండారం బయట పడుతోందన్న అక్కసుతో వైసిపి మూకలు పార్టీ కార్యాలయంపై ఆ రోజు దాడులకు తెగపడ్డాయి అన్నారు ప్రతిపక్షంలో ఉండి అత్యంత క్రమశిక్షణ తో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరుసాగిస్తున్న టిడిపి కేడర్ పై ఒక్కసారిగా దాడులకు వైసిపి సైకో మూకలు దాడు లకు తెగబడ్డాయి అన్నారు ఆ సంఘటనలో పలువురు టిడిపి నేతలు, కార్యాలయ సిబ్బంది రక్తం చిందించారన్నారు . విజయవాడ గుంటూరు ప్రాంతాలకు చెందిన కొందరు వైసిపి నేతలను గుర్తించి పోలీసులకు తెలియపర్చినా అప్పటి వైకాపా ప్రభుత్వం సంబంధిత వ్యక్తులపై చర్యలు లేకపోగా పైగా పార్టీ కార్యాలయంలో పనిచేసే నేతలపై ఎదురు కేసులు పెట్టలేదా అని ప్రశ్నించారు అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తు రాలేదా వైసీపీకి అని ప్రశ్నించారు



## త్రాగునీటి సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్‌లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరానికి త్రాగునీటి సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ లో సిబ్బంది, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నీటి సరఫరాకి ముందే క్లోరిన్ తగు మోతాదులో ఉండేలా చూడాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం జీఎంసి హెడ్ వాటర్ వర్క్స్, మానస సరోవరం, నందివెలుగు రోడ్ ఆర్ఓబి, నార్ల ఆడిటోరియం, అన్నమయ్య చెరువు వాకింగ్ ట్రాక్ లను విభాగాధిపతులతో కలిసి పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత హెడ్ వాటర్ వర్క్స్ కి ఉండవల్లి నుండి వస్తున్న నీటి శాతం, ట్రీట్మెంట్, ల్యాబ్, ఆలం, క్లోరిన్ కలపడం, సిబ్బంది, పంపింగ్ పాయింట్స్ తదితర వివరాలను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాలో అతి కీలకమైన హెడ్ వాటర్ వర్క్స్ లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటి సరఫరాకి అవసరమైన మోటార్ల మరమత్తుకు గురై, నెలలు గడిచినా చేయకపోవడం తెలుసుకొని, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం మోటార్లను మరమత్తు చేయించాలని ఎస్ఈని ఆదేశించారు. ల్యాబ్, ఫిల్టరేషన్ బెడ్స్ ని పరిశీలించి, నిర్దేశిత టైం ప్రకారం శ్యాంపిల్స్ పరిశీలించి, రికార్డ్ బుక్ లో నమోదు చేయాలన్నారు. మానస సరోవరం పార్క్, నార్ల ఆడిటోరియంలను పరిశీలించి, వాటి అభివృద్ధికి ఇప్పటి వరకు ఉన్న ప్రతిపాదనలను అందించాలని సిటి ప్లానర్, ఎస్ఈలను ఆదేశించారు. అన్నమయ్య చెరువు వాకింగ్ ట్రాక్ లో పెండింగ్ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయలని ఈఈని, నందివెలుగు రోడ్ లోని ఆర్ఓబి సర్వీస్ రోడ్ల వెంబడి విద్యుత్ స్తంభాలు డ్రైన్ వైపుగా ఏర్పాటు చేయడానికి సర్వే చేయాలనీ సిటి ప్లానర్ ని ఆదేశించారు. నార్ల ఆడిటోరియం పరిసరాల్లో చెత్త కుప్పలు గమనించి, వ్యర్థాలు వేసేవారిని గుర్తించి, అపరాధ రుసుం విధించాల ని, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ మానం పద్మశ్రీ, సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణపై పటిష్ట పర్యవేక్షణ జరగాలి




**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ధరల నియంత్రణపై పటిష్ట పర్యవేక్షణ జరగాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ సమావేశం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిత్యావసర వస్తువుల ధరల పరిస్థితిని పర్యవేక్షించడానికి జిల్లా స్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ కమిటిని ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. కమిటీ చైర్ పర్సన్ గాజిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్ గా జాయింట్ కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా సరఫరా అధికారి ఉంటారని చెప్పారు. నిత్యావసర సరుకులతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు, సంబంధిత రంగాల వ్యక్తులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. టమాటాలు, ఉల్లిపాయ ధరలు నిలకడగా ఉన్నాయని, మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ధరలు పెరుగుదల గనునించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదని స్పష్టం చేశారు. మార్కెటింగ్, ఆహార తనిఖీ అధికారులు, తూనికలు కొలతల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతు బజార్ లను మెరుగు పరచాలని అన్నారు. జిల్లా హోల్ సేల్ వర్తకుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ అనంతపురం, హిందూపూర్, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో జనవరి 28 నుంచి చింత పండుకు సంబంధించి పంట కోతల ప్రారంభం అయినందున రాబోవు 10 రోజులలో ప్రస్తుతం ఉన్న ధరలు ఇంకను తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, మార్కెటింగ్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, తూనికలు, కొలతల అధికారులు, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పప్పుల, వంట నూనెలు, బియ్యం వ్యాపారస్తుల అసోసియేషన్స్, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## చిత్తడినేలలుపై విద్యార్థులకి చిత్రలేఖన పోటీలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** చిత్తడి నేలలు దినోత్సవం పురస్కరించుకుని మారిసుపేటలోని ఎన్ సి ఆర్ ఎం హై స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు సోమవారం నిర్వహించారు. సమగ్ర శిక్ష ప్రభుత్వం ఆదేశాల మేరకు చిత్తడి నేలలు అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు చిత్రలేఖనోపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్ తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకత పెయింటింగ్ ద్వారా చాలా చక్కగా గీశారు. వన్య ప్రాణుల రక్షణ, కాలుష్య నివారణ, వరదలను నియంత్రించడం, వలస పక్షుల నిలయాలు వివిధ రకాలుగా చాలా చక్కగా చిత్రీకరించారన్నారు. సీఆర్పీ శ్రీదేవి,విద్యార్థులు, చిత్రలేఖన ఉపాధ్యాయుడు బెల్లంకొండ వెంకట్ ను ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ అభినందించారు.

## నేడు విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్:** చెంచుపేటలోని కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కంటి జోళ్ళను పంపిణీ చేయనున్నారు. ,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా కళ్ళజోళ్ల పంపిణీ జరగనుంది. ఈ మేరకు ఏర్పాట్లను సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె విజయలక్ష్మి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ అన్నపూర్ణ, జిల్లా అప్తాలామిక్ ఆఫీసర్స్ పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందించారు.

## ప్రైవేట్ వైద్యశాలలు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పోర్టల్ నమోదు చేసుకోండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వారి ఆదేశం మేరకు తెనాలి డివిజన్ లోని ప్రైవేట్ హాస్పిటల్స్, క్లినిక్స్, డిస్పెన్ససారీస్, ల్యాబ్ లు, స్కాన్ సెంటర్లు తప్పనిసరిగా ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. ఆయా హాస్పత్రులు, ల్యాబ్, స్కాన్ సెంటర్లు, డిస్పెన్సరీ యాజమాన్యం వెంటనే స్పందించి హెచ్పిఆర్, హెచ్ ఎఫ్ఆర్ నమోదు చేసుకోవాలని ఆమె ఆదేశించారు.

# శివయ్యా.. కరుణచూపరేమయ్యా..!

మొదటి పేజీ తరువాయి

## గడ ఏడాది ఉత్సవాల్లో లోపాలు ఇవి..




ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతి శైవ క్షేత్రానికి వీఐపీల తాకిడి గత ఏడాది భారీగా పెరిగింది. దీంతో క్యూ లైన్ లో ఉన్న భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని స్థానికులు పేర్కొంటున్నారు. స్వామి వారి ప్రసాదమైన లడ్డూలు సరిపడలేదని ఏడాది భక్తులకు సరిపడా లడ్డులు తయారు చేయించాలని వారు కోరుతున్నారు. పార్కింగ్ టెండర్లు దక్కించుకున్న వారు నది తీర ప్రాంతంలో మాత్రమే వాహనాలకు పార్కింగ్ రుసుము వసూలు చేయాల్సి ఉండగా ఇతర ప్రాంతాల్లోనూ వాహనదారుల వద్ద ముక్కు పిండి మరీ వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉత్సవాల్లో భక్తులకు సపర్యలు చేసేందుకు హాజరయ్యే సేవకులంతా ఒకేచోట గుమికూడి ఉండటం కూడా ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు.

## నేడు రెండో విడత సమన్వయ కమిటీ సమావేశం..

ఈనెల 15వ తేదీన జరగనున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అమరేశ్వరాలయంలో జరిగే వేడుకల ఏర్పాట్లకు గత నెల చివరిలో ఆలయ సమన్వయ కమిటీ మొదటి సమావేశం సత్తెనపల్లి ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. గత నెల 29న ఉదయం సమీక్షకు అధికారులందరూ హాజరు కాకపోవడంతో సాయంత్రం నిర్వహించారు. అయినా పూర్తిస్థాయి లో అన్ని శాఖల అధికారులు హాజరు కాలేదు. మంగళవారం జరగనున్న ఈ సమన్వయ కమిటీలో గత ఏడాది జరిగిన లోపాలపై సమీక్షించి, తిరుణాళ్ల ఏర్పాట్లను పూర్తిస్థాయిలో ప్రారంభించే అవకాశం ఉంది.



# ఉత్తమ సేవలు అందించడమే పోలీసుల లక్ష్యం

**– జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రతి సోమవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించబడే గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజలు స్వేచ్ఛగా తమ వినతులు, ఫిర్యాదులను జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు తెలియజేయవచ్చని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ప్రజల ఫిర్యాదులను సత్వరంగా, సంతృప్తికరంగా పరిష్కరించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజల సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 170 ఫిర్యాదులు స్వీకరించబడినట్లు ఎస్పీ తెలిపారు. వీటిలో ఆర్థిక అంశాలు, గొడవలు, బెదిరింపులు, కుటుంబ తగాదాలు, వివిధ రకాల మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లు వెల్లడించారు. స్వీకరించిన ఫిర్యాదులను ఆన్లైన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు పరిష్కరించిన వెంటనే సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించి, వారి ధృవీకరణ తీసుకోవాలని, ఫిర్యాదుదారులకు తెలియకుండా ఏ ఫిర్యాదును కూడా ఆన్లైన్‌లో మూసివేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి వారి ఫిర్యాదులు స్వీకరించి, వారి ఫిర్యాదులు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి. రమణమూర్తి, డీఎస్పీలు అబ్దుల్ అజీజ్ (ఈస్ట్), శ్రీనివాస్ రెడ్డి (మహిళా పోలీస్ స్టేషన్), బెల్లం శ్రీనివాసరావు (ట్రాఫిక్), పి జి ఆర్ ఎస్ సీఐ శ్రీ బిలాలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# పరిష్కరించదగిన సమస్యలు ఒక్కరోజులోనే పరిష్కారం




మొదటి పేజీ తరువాయి

అర్జీదారులకు తెలియచేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా తొలుత ఆధార్ సీడింగ్, జిఆర్పీ సేవల కోసం అనేక రోజుల నుండి అర్జీలు ఇస్తున్నామని అరుణ (సాయిబాబానగర్), పద్మావతి (గోరంట్ల), రమేష్ (గుండారావుపేట) కమిషనర్ దృష్టికి తీసుకురాగా తక్షణం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, సదరు అర్జీదారుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అర్జీదారులు కమిషనర్ దృష్టికి సమస్య రాగానే పరిష్కారం అవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో అందాల్సిన సేవల గూర్చి జిఎంసికి ఎవరైనా ప్రజలు వస్తే సంబందిత సచివాలయ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ తో పాటు, ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఆర్జీల పరిష్కారం చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. ప్రజల నుండి అర్జీలు తీసుకొని మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీల పరిష్కారం తూతూ మంత్రంగా చేస్తే సహించబోమని, ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీ అందిన 24 గంటల్లోగా పరిశీలించి, పరిష్కారం చేయాలని, చేయలేకుంటే తగు వివరాలతో ఫిర్యాదికి ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని, జీరో బియాండ్ ఎస్ఎల్ఏ నిర్వహించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 63 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 20, ఇంజినీరింగ్ విభాగం 25, రెవెన్యూ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 5, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# పొదుపు సొమ్ముతో ఉడాయించిన ఆర్పీ

మొదటి పేజీ తరువాయి

విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పలువురు డ్వాక్రా మహిళలు నరసరావుపేట కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అర్జీ సమర్పించారు. ఈ ఆరోపణలపై అధికారుల స్పందన ఇంకా వెలువడాల్సి ఉంది. సంబంధిత శాఖలు దర్యాప్తు చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని మహిళలు కోరుతున్నారు.

# నామినేట్ పదవులు ఎక్కడ? కూటమి నేతల్లో అసహానం

మొదటి పేజీ తరువాయి

పలువురు విమర్శిస్తున్నారు ఇప్పటికీ దఫ దఫాలుగా కొన్ని నామినేట్ పదవులు భర్తీ చేసిన ప్రభుత్వం మరికొన్నిటి విషయంలో జాప్యం చేస్తుందని ముఖ్యంగా దేవాలయాల పాలకమండలి ఏర్పాట్లు జరుగుతున్న జాప్యం ఆశావాహుల్లో అసంతృప్తి నిస్పృహలు వ్యక్తం అవుతున్నాయి పార్టీ విజయం కోసం పనిచేసిన నేతలు ఏదో ఒక పదవి ఆశిస్తారు కీలక నేతలు కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం పోటీపడితే ద్వితీయ శ్రేణి నేతలు దేవాలయాల పాలకమండలలో స్థానం కోసం ఎదురుచూస్తున్నారు కొన్ని ఆలయాలకు చైర్మన్ లను నియమించిన కూటమి ప్రభుత్వం కొన్ని ప్రధాన దేవాలయాలపై దృష్టి పెట్టలేదు పెదకాకానిలోని పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఇలాకా లో ప్రధాన ఆలయంగా ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ బోర్డు లో స్థానం కోసం కూటమిశ్రేణులు ఎదురుచూస్తున్నారు అయినా తీవ్ర జాప్యం జరుగుతుంది ఈ పరిణామాలు భవిష్యత్తులో పార్టీ విజయంపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని భావిస్తున్నారు గత ఎన్నికల్లో కూటమి గెలుపులో కీలకంగా వ్యవహరించిన నేతలు పదవుల కోసం ఎదురుచూస్తున్నారు అందరికీ పదవులు ఇవ్వలేకపోయినా కొందరికైనా స్థానం కల్పించగా తప్పదు కానీ ప్రభుత్వం ఎంత జాప్యం ఎందుకు చేస్తుందో తెలియక ఆశావాహుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది వైసిపి హయాంలో కార్పొరేషన్ చైర్మన్ ల తోపాటు దేవాలయాల కమిటీ నియామకానికి ప్రాధాన్యమించింది ఎక్కువ మందికి స్థానం కల్పించడంతో అప్పటి ప్రభుత్వంపై పెద్దగా అసంతృప్తి వ్యక్తం కాలేదు కానీ కూటమిపాలనలో ఇందుకు భిన్నంగా జరుగుతుంది. నాన్పుడు ధోరణి లేకుండా పదవులు భర్తీ చేస్తే అది ప్రభుత్వానికి మంచిదని అందరూ భావిస్తున్నారు ఎన్నికల్లో కష్టపడిన వారిని గుర్తించి పదవులు ఇవ్వాలని కేడర్ కోరుతుంది సకాలంలో నియామకాలు చేసి ఉంటే ఇప్పటికే ఒక టర్మ్ పూర్తి అయి ఉండేది. పదవులు నిర్వహించేవారు సంతోషంగా ఉండేవారు కానీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడంపై విమర్శలకు భావిస్తుంది దక్షిణ భారత కాశిగా పేరుగాంచిన శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా శైవ క్షేత్రాలలో ఒకటిగా వెలుగొందుతుంది పెదకాకాని ఆలయానికి దేశ విదేశాలతో పాటు పలు రాష్ట్రాల భక్తులు సైతం స్వామివారిని దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు ఏటా ఆదాయం కూడా కోట్లలోనే వస్తుంది కానీ పాలకమండలి లేని లోటు కనబడుతుంది పాలకమండలి లేక పాలన అస్తవ్యస్తంగా ఉందన్న విమర్శలు ఉన్నాయి దీంతో ఆలయ పవిత్రత దెబ్బతింటుందని భక్తుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది శివాలయం పాలకమండలి కోసం గతంలో జీవో జారీ చేసిన ప్రభుత్వం పదవులు ఆశించే వారి దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించింది కానీ శివాలయం పాలకమండలి ఏర్పాటు కాకపోవడంపై కూటమి నేతలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు ప్రతిదీ ఇలా నాచుకుంటూ పోతే పార్టీని నమ్ముకున్న క్యాడర్ ఏమైపోతుందన్న ప్రశ్న తెలుస్తుంది త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం మర్చి పోతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది ఆలయ కమిటీ చైర్మన్ రేసులో బీసీ సామాజిక వర్గానికి చెందిన కోసూరు పూర్ణచంద్రరావు ఉన్నారు. పార్టీ కష్ట కాలంలో అండగా నిలిచిన నేతకే చైర్మన్ పదవి అందించాలన్న ఆలోచనలో స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఉన్నారు ఆలస్యం అయితే అమృతం కూడా విషంగా మారే అవకాశం ఉందని కూటమి క్యాడర్ భావిస్తుంది ఇప్పటికైనా జాప్యం చేయకుండా ప్రభుత్వం పాలకమండలి నియమిస్తుందో లేదో వేచి చూడాలి.

## క్షేత్రస్థాయి కూర్పు పూర్తయినప్పటికీ

పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయ పాలకమండలి ఏర్పాటుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాలకమండలిలో 13 మంది ట్రస్ట్ సభ్యులు ఒకరు ఎక్స్ అఫీషియగా మొత్తం 14 మందితో ట్రస్ట్ బోర్డు నియామకం జరగాల్సి ఉంది అందులో 50% ఎస్సీ, ఎస్టీ బీసీలకు అందులో తప్పనిసరిగా ఒక బ్రాహ్మణ ఒక నాయి బ్రాహ్మణ ఉండాల్సి ఉంది 50% మహిళలు సుమారు ఏడుగురు మహిళలు ట్రస్టీలుగా ఉండాల్సి ఉంది దేవాదాయ శాఖ 6 నెలల క్రితమే ట్రస్ట్ బోర్డు నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసి ఉండటంతో నామినేట్ పదవులపై ట్రస్ట్ బోర్డులో చోటు కోసం 30 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు అర్హులైన వారిని చూసి స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు చేసినప్పటికీ దస్త్రం ముందుకు కదలక సీఎం పేషీలోనే ఉండిపోయిందని సమాచారం.

# ఏఐ మోడళ్లు భవిష్యత్తులో సుస్థిర అభివృద్ధికి బలమైన పునాది

## స్విస్‌నెక్స్ ఇన్ ఇండియా కంపెనీ అకడెమిక్ ఎంగేజ్‌మెంట్ హెడ్ లీనా మారైకే జోసెఫిన్ రోబ్రా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు తక్కువ ఖర్చుతో, స్వదేశీ అవసరాలకు అనుగుణంగా రూపొందించే ఓపెన్ సోర్స్, లో రిసోర్స్ ఏఐ మోడళ్లు భవిష్యత్తులో సుస్థిర అభివృద్ధికి బలమైన పునాదిగా మారతాయని స్విస్‌నెక్స్ ఇన్ ఇండియా కంపెనీ అకడెమిక్ ఎంగేజ్‌మెంట్ హెడ్ లీనా మారైకే జోసెఫిన్ రోబ్రా అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం మరియు కోర్ ఏఐ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో " కాన్‌క్లేవ్ ఆన్ రెస్పాన్సిబుల్ అండ్ సస్టేనబుల్ ఏఐ" అనే అంశంపై సదస్సును నిర్వహిం చారు. ఈ సదస్సును " బిల్డింగ్ బెటర్ విత్ ఏఐ : సస్టేనబిలిటీ యాస్ ఏ బ్లూ ప్రింట్ ఫర్ ఇండియా" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్విస్‌నెక్స్ ఇన్ ఇండియా కంపెనీ అకడెమిక్ ఎంగేజ్‌మెంట్ హెడ్ లీనా మారైకే జోసెఫిన్ రోబ్రా మాట్లాడుతూ సాంకేతికత దేశాభివృద్ధికి అనేక రంగాల్లో ఉపయోగపడుతోందని తెలిపారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన టెడ్‌ఎక్స్ స్పీకర్ ఎమినెంట్ ఇంజినీర్, ఫోర్బ్స్ 200 డీజీఈఎంఎస్, మాజీ ఏసీఎం ఇండియా అధ్యక్షుడు డా. శ్రీనివాస్ పద్మనాభుని మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఏఐ ఆధారిత పంట దిగుబడి అంచనాలు, నేల ఆరోగ్య విశ్లేషణ, వాతావరణ సూచనల ఆధారంగా పంటల ఎంపిక, తెగుళ్లను ముందుగానే గుర్తించే అనువర్తనాలు రైతులకు ఎంతో ఉపయోగపడతా యన్నారు. కార్యక్రమంలో స్విస్‌నెక్స్ ఇన్ ఇండియా కంపెనీ అకడెమిక్ ఎంగేజ్‌మెంట్ హెడ్ లీనా మారైకే జోసెఫిన్ రోబ్రా, టెడ్‌ఎక్స్ స్పీకర్ ఎమినెంట్ ఇంజినీర్, ఫోర్బ్స్ 200 డీజీఈఎంఎస్, మాజీ ఏసీఎం ఇండియా అధ్యక్షుడు డా. శ్రీనివాస్ పద్మనాభుని, బెంగళూరులోని సీఐఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తన్వీర్ హసన్, అమృత విశ్వ విద్యాపీఠం ప్రొఫెసర్ శ్రీరామ్ దేవనాథన్, ఐఐటీ మద్రాస్ సీఈఆర్ఏఐ ఏఐ పాలసీ హెడ్ డాక్టర్ గీతా రాజు, ఐఐటీ ఏఐసీవోఈ ప్రాజెక్ట్ సైంటిస్ట్ కే.రుత్విక్, డిజిటల్ ఫ్యూచర్ ల్యాబ్స్ రీసెర్చ్ మేనేజర్ హర్లీన్ కౌర్, వర్చువల్‌గా విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పరిశీలించిన ప్రజారోగ్యశాఖ అధికారి



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు పట్టణం లోని ఆయా వార్డు లలో పర్యటించి రోడ్లపై , కాలువల లో చెత్త, వ్యర్థాలను వేసే వారికి జరిమానాలు విధించారు. 31, 32, 22 వార్డు లలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. యడ్ల లింగయ్య కాలనీ లో ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తరలిస్తున్న పనులను పరిశీలించి, మురుగు నీరు రోడ్ల పైకి చేరకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందినీ ఆదేశించారు. 31 వార్డు కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ జరుగనున్నందున ఆ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బందితో కలిసి పాఠశాల ప్రాంగణం ను పరిశీలించారు. పాఠశాల ఆవరణంను శుభ్రం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. 22 వ వార్డు మఠం బజార్, రావి వారి వీధి ప్రాంతాలలో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఇంటి ముందు కాలువలో వ్యర్థాలు వేసి అపరిశుభ్రం చేయడం తో ఆ ఇంటి యజమానులకు రూ. 500 జరిమానా విధించారు. చెత్తను, ఇతర వ్యర్థాలను రోడ్లపై, కాలువ లలో వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చెత్తను మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్, శానిటరీ సెక్రటరీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్‌కు వినతుల వెల్లువ



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో 243 వినతులు అందగా, రెవిన్యూ క్లినిక్ కు 152 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలితో కలసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి సోమవారం అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ క్లినిక్ లో వస్తున్న అర్జీలను పరిశీలించారు. పి.జి.ఆర్.ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో అందిన వినతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ స్వయంగా రెవిన్యూ క్లినిక్ లో కూర్చుని అర్జీలు స్వీకరించారు. రెవిన్యూ క్లినిక్ లో అందిన విన్నపాలను పరిశీలించారు. రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేశారు. మొదటి కౌంటర్లో కొత్త డి పట్టా మంజూరు, డి పట్టాదారుని పేరు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయుట, ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల ఆక్రమణ, నిషేధిత భూములు 22 (ఏ) నుండి తొలగించుట, కొత్త ఇండ్ల స్థలము పట్టాకు అర్జీలు స్వీకరించారు. రెండవ కౌంటర్లో భూ సేకరణ సమస్యలు, సి.ఆర్.డి.ఏ సమస్యలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం, పౌర సరఫరాలకు సంబంధించిన అంశాలు, ఎఫ్ఎంసి, కులం, పుట్టిన తేదీ, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సర్టిఫికెట్లకు, మీ సేవకు సంబంధించినవి అర్జీలు స్వీకరించారు. మూడవ కౌంటర్లో సుమోటో సవరణలు, ప్రైవేటు భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయుట, కొరిలేషన్ సవరణలు, ఆర్ఓఆర్ సమస్యలు, సివిల్ తగాదాలు, భూమి మార్పిడి – వ్యవసాయం నుండి వ్యవసాయేతర అంశాలకు సంబంధించిన వివరాలను తీసుకున్నారు. నాలుగవ కౌంటర్లో రీసర్వే సమస్యలు, సర్వే సబ్ డివిజన్ మరియు ఎఫ్ లైన్ హద్దులకు, ఇతర సర్వే సమస్యలకు సంబంధించిన అంశాలు స్వీకరించారు.

### పి.జి.ఆర్.ఎస్ లో అందిన కొన్ని అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి..

గుంటూరు దాసుపాలెంకు చెందిన సి. హెచ్. బుల్లెమ్మ వినతి పత్రం సమర్పిస్తూ మరణించిన తన భర్త పేరును రేషన్ కార్డులో తొలగించి కొత్త కార్డు జారీ చేయాలని కోరారు. గుంటూరు చుట్టుగుంట ప్రాంతానికి చెందిన ఒక మహిళ తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పిస్తూ కోరారు. గుంటూరు జొన్నలగడ్డకు చెందిన వంగా రాజశేఖర రెడ్డి వినతి పత్రం సమర్పిస్తూ తుఫాను నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరారు. గుంటూరు నెహ్రూనగర్ కు చెందిన వి.వి.శివయ్య అర్జీని సమర్పిస్తూ తన గృహాన్ని రిజిస్ట్రేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థాన పవిత్రతను కాపాడండి

### – విశ్వహిందూ పరిషత్ వినతి

**గుంటూరు మేజర్ న్యూస్:** అమరావతిలోని శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యాల మాటున ఆలయ పవిత్రతకు భంగం కలిగించే పలు ఉల్లంఘనలు జరుగుతున్నాయని విశ్వహిందూ పరిషత్ అమరావతి కమిటీ సోమవారం ఆరోపించింది. ఆలయ అంతర్గత ప్రాకారాల్లో పాదరక్షలతో భక్తుల ప్రవేశం, వాహనాల పార్కింగ్, గర్భగుడి, ప్రాకారాల్లో మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల భక్తుల ధార్మిక భావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. మొదటి ప్రాకారంలో అనధికార వాణిజ్య దుకాణాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, ఈ విధానాల వల్ల దేవాలయ ఖజానాకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈఓ తీరు మారకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు దేవస్థాన ఈవో కె. రేఖకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అమరావతి అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ నాయకులు బెల్లపు సుబ్బారావు, అప్పికట్ల శ్రీనివాసరావు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యాపార సంస్థ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలి

### – నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి వ్యాపార సంస్థ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలని, 2026–27 ట్రేడ్ ఫీజులు జనరేట్ అయినందున నెలాఖరులోపు చెల్లించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య చట్ట ప్రకారం నగర పరిధిలో వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలని, లేని వారు తక్షణం అందుబాటులోని వార్డ్ సచివాలయంలోని శానిటేషన్ కార్యదర్శికి దరఖాస్తులు అందించాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నామని, తమ అవుట్ డోర్ ఇన్స్పెక్షన్లలో వాటిపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఎక్కడైనా చట్ట ప్రకారం తీసుకోవాల్సిన ట్రేడ్ లైసెన్స్ లేకుండా గుర్తిస్తే వారితో పాటు సంబందిత శానిటేషన్ కార్యదర్శి, ఇన్స్పెక్టర్లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఈ నెలాఖరులోపు చెల్లించాలని, లేకుంటే మార్చి 1వ తేదీ నుండి బకాయిలపై 25 శాతం అపరాధ రుసుం విధించబడుతుందని తెలిపారు.

# అన్నక్యాంటీన్లలో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం తగదు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్‌ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో లైట్లు, ఫ్యాన్ లు, త్రాగునీరు, పారిశుధ్యంపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ తెచ్చుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకుడదన్నారు. క్యాంటీన్ లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని అందరికీ కనిపించేలా ఉంచాలన్నారు.



# వరి కుప్ప దగ్ధం

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో. వరి గొప్ప దగ్ధం అయింది. నాయుడు సీతయ్యకు చెందిన ఎకరం నర. వరి కుప్ప అగ్నికి ఆహుతి అయినది. దుగ్గిరాల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసు జాగిలాలతో సంఘటన స్థలానికి దుగ్గిరాల ఎస్సై ఎస్ వెంకట రవి పరిశీలించి తనిఖీ చేశారు .గుర్తు తెలియని వ్యక్తులు కోసం విచారణ చేపట్టారు. నష్టం అంచనా వివరాలు తెలియవలసి ఉంది.

## ఈమని గ్రామంలో హిందూ సమ్మేళన కార్యక్రమం

**దుగ్గిరాల , మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి కావడంతో హిందూ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాళ్లపాక కోటిలింగాల సేవ క్షేత్ర పీఠాధిపతి శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి ఎంపీ ఎం ఎస్ ఐ డి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి హాజరైనారు ముందుగా కోలాటం వివిధ భక్తి గీతాలు ఆలపించడంతో గ్రామంలో భక్తి భావన వెల్లి విరిచింది . హిందూ సమైక్యత పై అవగాహన కల్పించారు . అతిథులను సత్కరించి శాలువాలతో సన్మానించారు .కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య నారిశెట్టి రమేష్ ,కే కృష్ణ ,ఎడ్ల సాయి కృష్ణ టి అశోక్ బి రామ్మోహన్రావు సీతారాం నాగ శేషు పసుపులేటి గణేష్ గురజాల దుర్గాప్రసాద్ గోపిశెట్టి బుజ్జి శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం 18,83,640 రూపాయలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా 18 లక్షల 83,640 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. . గుంటూరు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్. సిహెచ్ వెంకట శ్రీనివాసులు పర్యవేక్షణలోఆలయ కార్య నిర్వహణ అధికారి కే సునీల్ కుమార్ దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త దేవ భక్తుని రంగప్రసాద్ ఆలయ అర్చకులు స్వచ్ఛంద సేవా సంస్థలు మహిళలు భక్తులు పాల్గొని కానుకలను లెక్కించారు . శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కే సునీల్ కుమార్ తెలిపారు.

## మున్సిపల్ గ్రీవెన్స్ లో మూడు అర్జీలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఐతానగర్ కు చెందిన రమాదేవి, సుధాకర్ లు టిడ్కో గృహానికి సంబంధించి అర్జీలు అందజేశారు. వేంచుపేటే ఇందిరా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. మరో ప్రాంతంలో సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. సంబంధిత అర్జీలను ఆయా విభాగాల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఏసుబాబు తెలిపారు.

## స్థానిక అని గ్రేస్ వృద్ధాశ్రమంలో నవ్వులూరి శ్రీరామ్ మూర్తి జన్మదిన వేడుకలు



గురజాల మేజర్ న్యూస్ : స్థానిక గురజాల అని గ్రేస్ వృద్ధాశ్రమంలో నవ్వులూరి శ్రీరామ్మూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పేరు పోగు రజినీకాంత్ మాట్లాడుతూ నవ్వులూరి శ్రీరామ్ మూర్తి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని తెలిపారు మరెన్నో తెలుగుదేశం పార్టీలో అత్యున్నత పదవులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో కత్తి మహేష్ మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చింతకాయల పేతురు పొన్నూరు కోటేశ్వరరావు నవ్వులూరి శ్రీరాముడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అంతేకాక ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చిరు వ్యాపారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్:** ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులనీ శాసనసభ్యులు తెలిపారు. సోమవారం నరసరావుపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన అక్కడి చిరు వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వ్యాపారులు స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక కలాంటి వారని పేర్కొన్నారు. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ మరియు ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.. ముఖ్యంగా రాయితీపై అందిస్తున్న ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలను విస్తరించుకోవాలని సూచించా. రు. వ్యాపారం బలపడితే కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు. చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మార్కెట్‌లో మౌలిక వసతులు మెరుగుపర్చడం, వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పించడం కోసం అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని ఆయన వ్యాపారులకు పిలుపునిచ్చారు.



# అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన జనసేన నాగ శ్రీను రాయల్



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ వైసిపి నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై చేసిన అనాలోచిత వ్యాఖ్యలను ఖండించిన నాగ శీను రాయల్ వెల్లటూరు రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి నాగ శ్రీను మాట్లాడుతూ అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కూటమి నాయకులు ఎవరూ కూడా సహించరని, అంబటి చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, అంబటి రాంబాబుకి సొంత పార్టీ నుంచే ప్రాణహాని ఉందని ముందు అది తెలుసుకోవాలన్నారు. మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి శవరాజకీయాలు చేయడంలో మంచి దిట్టని ఈ శవ రాజకీయాల్లో మీరు బలి పశువులు కావద్దని హితబోధ చేశారు. అదే విధంగా లక్ష్మీపార్వతి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే చాలా మంచిదని లేదంటే మా జనసేన వీర మహిళలు చూస్తూ ఊరుకోరని మీ కన్ను పడ్డ కుటుంబాల నాశనాన్ని చూడందే నిద్రపోని మీరు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం సరికాదని, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎదుగుదలను ఆగిపోవడానికి కేవలం మీ పాత్రే కీలకమని తెలిపారు. అదేవిధంగా వినుకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ప్రముఖ నటులు కమలహాసన్ ని మించి మరీ నటిస్తారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గం ప్రజలు ఎవరూ కూడా మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని వినుకొండలో కూటమి ప్రభుత్వం చాలా బలంగా ఉందని, జీవి ఆంజనేయులు సారథ్యంలో వినుకొండ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, కూటమి నాయకులు ఎవరు కూడా వైసిపి నాయకులు మాటలు నమ్మవద్దని కూటమి ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఎవరు కూడా దీనికి బలి కాకూడదని ఏదైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని కూటమిని మరింత బలపరచాలని అన్నారు.

# గ్రామీణ కార్మికుల పొట్టగొట్టే విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలంటూ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా




**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** గ్రామీణ కార్మికుల పొట్టకొట్టే. వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలంటూ అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ సమితి సభ్యులు సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకం భాస్కరరావు ఆధ్వర్యంలో దుగ్గిరాల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ పేరిట కొత్త పథకాన్ని తెచ్చి గ్రామీణ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాన్ని. కేంద్ర. ప్రభుత్వం మోపిన భారాన్ని క్రమేపి పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర జరుగుతుందని లోకం భాస్కరరావు అన్నారు .మోసపూరిత పథకాన్ని రద్దు చేయాల నేపిలుపుమేరకు దుగ్గిరాల రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా.నిర్వహించినట్లు తెలిపారు . 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 500 నుండి 600 రూపాయల వేతనం అందజేయాలని పనిచేసిన వెంటనే బ్యాంకు ఖాతాలో వేతనం. జమ చేయాలని రోజుకి రెండు పర్యాయాలు ఫోటో పద్ధతులను రద్దు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. తదనంతరం ఎండిఓ ఏ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు .కార్యక్రమంలో లిబరేషన్ జి ల్లా కార్యదర్శి ఎంపి రాందేవ్ , కే కోటేశ్వరరావు జాన్ బి కరీమున్ హరికృష్ణ ఏడుకొండలు గాంధీ కోటేశ్వరరావు లక్ష్మీనారాయణ కోటి సుబ్బయ్య శ్రీను స్టాలిన్ తదితరులు గ్రామీణ కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా పదవులు పొందిన వారికి సన్మానం

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీలో జిల్లా పదవులు పొందిన



ఇరువురు నాయకులను ఆ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు.పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం పి డబ్ల్యుడి కాంప్లెక్స్ లో గల తోట రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి పదవి పొందిన వేముల తిరుమల కుమార్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు పదవి పొందిన షేక్ వలి లను దుశ్శాలువ, పూలదండలతో ఘనంగా సన్మానించారు.దాచేపల్లి పట్టణానికి చెందిన ఇరువురు సీనియర్ నాయకులకు జిల్లా పదవులు దక్కడం హర్షణీయమని ఈ సందర్భంగా తోట వెంకటేశ్వర్లు తెలిపారు.పార్టీ ని నమ్ముకొని పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని రెండు పదవులు లభించడం ద్వారా స్పష్టమైందని తోట తెలిపారు.కేవలం తెలుగు దేశం పార్టీ లోనే కార్యకర్త కు ప్రాధాన్యత ఉంటుందని నిరూపితమైందన్నారు.ఎమ్మెల్యేయరపతినేని ఆశీస్సులతో గురజాల నియోజకవర్గం లో పార్టీ ని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా తోట స్పష్టం చేశారు.తమకు జిల్లా పదవులు రావడం పట్ల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కు తిరుమల కుమార్,వలి లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి నారాయణ,తంగెడ మేజర్ డిసి చైర్మన్ పగడాల భాస్కరరావు, షేక్ రఫీ, కోట సాయన్న,తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తోట వెంకట్రామయ్య, షేక్ ఇదయతుల్ల,టంటం శ్రీనివాసరావు,ధర్మవరపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెనుమూలి గ్రామంలో వైభవంగా శ్రీ పేరంటాలమ్మ తిరునాళ్ళ ఉత్సవాలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలం పరిధిలోని పెనుమూ లి గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీ పేరంటాలమ్మ తిరునాళ్ళ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి . మొదటి రోజు అమ్మవారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా రెండవ రోజు అర్చకులు రామనాథం ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు . సోమవారం సాయంత్రం మేళతాళాలు నడుమ సినిమా నుకు గుమ్మడికాయలు కట్టి యువకులు బండి లాగుతుండగా భక్తులు గంపలో కూర్చుని సినిమాను కు వేలాడుతూ గు లాము విభూతి చల్లి తమ మొక్కులను తీర్చుకున్నారు . గ్రామం నుండే గాక పరిసర గ్రామాల నుంచి భక్తులు మహిళల విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు .గ్రామానికి చెందిన ఆడపడుచులు కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# బిజెపి లోకి చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు



**గుంటూరు కాలరెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ నారాయణ సమక్షంలో తూర్పు నియోజకవర్గం పాత గుంటూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీలో జిల్లా ఉపాధ్యక్షులుగా హోంగార్డ్స్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా వివిధ బాధ్యతలు నిర్వర్తించిన రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి వారి అనుచరులతో బిజెపిలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు అదేవిధంగా నల్లపాడుకు చెందిన హబీబున్నీసా కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈసందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకీ విస్తృతంగా తీసుకు వెళ్లాలని తద్వారా ఎక్కువ మంది పార్టీకి ఆకర్షితులయ్యే విధంగా పనిచేసి వారిని పార్టీలో చేరే విధంగా కృషిచేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక సభ్యులు గల ఏకైక పార్టీ భారతీయ జనతాపార్టీ అని ఈ పార్టీలో ఒకసారి కండువా కప్పుకొని పార్టీలో చేరితే వారి ఒళ్లంతా పులకరించి పోతుందని దేశం కోసం ధర్మం కోసం మన వంతు ఏదైనా చేయాలని కార్యకర్తలకు అనిపిస్తుందని ఒకసారి పార్టీలో చేరితే జీవితాంతం ఈ పార్టీలోనే కొనసాగాలి అనిపిస్తుందని ముఖ్యంగా భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఎన్నో ఆకర్షణీయమైన పథకాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు అందుతున్నాయని, మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కన్న కలలను మోడీ గారి ద్వారా ఫలితాలు వస్తున్నాయని ఇటువంటి పార్టీలో మీరంతా చేరటం ఎంతో గర్వకారణం అని వారు అన్నారు. నూతనంగా చేరిన రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూలి బిజెపి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలనకు ఆకర్షితులై నేను పార్టీలో చేరానన్నారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ కెవి సుబ్బారావు రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ భజరంగ్ రామకృష్ణ తోట శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ శ్రావణకుమారి ఉపాధ్యక్షులు విమలాదేవి కార్యదర్శులు నారాయణరెడ్డి శివయ్య కుందూరు నాగేశ్వరరావు పలువురు మోర్చా అధ్యక్షులు మండల అధ్యక్షులు, రావూరు చంద్రశేఖర్ రావూరు సుబ్రహ్మణ్యం బడే సుబ్బారెడ్డి దీక్షితులు జొన్నాభట్ల మురలీకృష్ణ వీరవల్లి మాల్యాద్రి జనసేన జిల్లా సెక్రటరీ పుల్లాభట్ల ఫణి కుమార్ శర్మ దాసరి శ్రీనివాసరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్పీ, జేసీ లను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అధ్యక్షులు జానీ సైదా





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణారావు ని మరియు జాయింట్ కలెక్టర్ సంజనా సింహ ని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రస్తుత శాంతి భద్రతల పరిస్థితులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు భద్రత, పారదర్శక పరిపాలన, చట్టసువ్యవస్థ పటిష్టతపై అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను షేక్ జానీ సైదా అభినందించారు. జిల్లా అభివృద్ధి దిశగా అధికారులు ప్రజాప్రతి నిధులతో సమన్వ యంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిస్కారం : ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భం గా ప్రజల వద్ద నుండి ఆయన స్వయంగా అర్జీ లు స్వీకరించి, ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలిం చారు. తాగునీటి కొరత, రహదారుల మరమ్మ తులు, కాలువల నిర్మాణం, విద్యుత్ సమస్య లు, పింఛన్లు, రేషన్, గృహ నిర్మాణం వంటి పలు అంశాలపై ప్రజలు తమ సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకో వాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు కార్యాలయాలకు తిరుగుతూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ఇలాంటి వేదికల ద్వారా వారి సమస్యలను నేరుగా తెలుసు కుని పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని అరవింద బాబు తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి అర్జీపై సమగ్రంగా స్పందించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని, ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించా లని ఆయన సూచించారు.

# ప్రజా అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 110అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్య తగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధి లో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాల న్నారు. అర్జీదారులతో మాట్లాడా లని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# 5న సాగునీటి సంఘాల అధ్యక్షుల సదస్సు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని సాగునీటి సంఘాల అధ్యక్షులతో ఈ నెల 5వ తేదీన సదస్సును నిర్వహిస్తున్నారు. "మన నీరు-మన భవిష్యత్తు" సాగునీటి సంఘాల పాత్ర శీర్షికన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ సదస్సు అమరావతిలో హైకోర్టు దగ్గర పెరేడ్ గ్రౌండ్స్ లో 5వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల నుండి జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి భారీ ఎత్తున సాగునీటి సంఘాల అధ్యక్షులు హాజరు కానున్నారని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఈ సదస్సు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ బి.రాంబాబులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం పరిశీలించారు. భోజన వసతి ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం తదితర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, ఏఎస్పీ ఏ.టి.వి రవి కుమార్, డిఎస్పీ టి.మురళీ కృష్ణ, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి కృష్ణకు కారుణ్య నియామక పత్రం అందించిన కలెక్టర్



**గుంటూరు కాలరెక్టరేట్ మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణం గంగానమ్మపల్లికి చెందిన ధర్మవరపు జ్యోతి కృష్ణకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కారుణ్య నియామక పత్రాన్ని సోమవారం అందించారు. జ్యోతి కృష్ణ తండ్రి సాంబశివరావు వట్టిచెరుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా కారుణ్య నియామక పత్రాన్ని అందజేసి, విధులు అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి జంగా పరామర్శ



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల ప్రమాదం లో మృతి చెందిన పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామానికి చెందిన సంకురాత్రి జగపతిబాబు కుటుంబాన్ని టిటిడి పాలకమండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పరామర్శించారు.తమ కు బంధువైన సంకురాత్రి జగపతిబాబు సంక్రాంతి పండుగ సమయంలో పుట్టింటికి వెళ్ళిన భార్య, పిల్లలను తీసుకువచ్చేందుకు ద్విచక్ర వాహనం పై వెళ్తున్న జగపతిబాబు రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. ప్రస్తుతం స్వంత గ్రామం గామాలపాడు లో ఉన్న జంగా సోమవారం మధ్యాహ్నం జగపతిబాబు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జంగా వెంట గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక వైభవానికి శ్రీకారం శ్రీనిదానంపాటి

# శ్రీలక్ష్మి అమ్మవారి జాతర తేదీ ఖరారు



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలం పరిధిలోని నిదానంపాటి గ్రామంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు లగ్నపత్రికను నిర్ణయించారు.స్వస్తశ్రీ విశ్వవాసు నామ సంవత్సరము, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, కృష్ణపక్షం పంచమి తిథి అయిన 2026 మార్చి 8వ తేదీ ఆదివారం నాడు శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం నిర్వహించేందుకు సుముహూర్తం ఖరారు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా యాగంటి వంశస్తులు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఈవో ఆదిశేషనాయుడు, గ్రామ పెద్దల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి లగ్నపత్రికను అధికారికంగా నిర్ణయించారు.ఈ తిరునాళ్లను భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# వృద్ధురాలికి ఇంటి స్థలం మంజూరు

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట రావిపాడు గ్రామానికి చెందిన మేడా రాములమ్మ అనే వృద్ధురాలికి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా 2.5 సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేశారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఇంటి స్థలం పట్టాను వృద్ధురాలికి అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

# నేడు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

## పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్న శాసనసభ్యులు కన్నా

**ముప్పాళ్ళ మేజర్ న్యూస్ :** "మీ భూమి- మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకముల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరగనుందని తసిల్దార్ నగేష్ తెలిపారు. మండలంలోని పలుదేవర్లపాడు గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ హాజరుకానున్నారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, సంబంధిత రైతు సోదరులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై వారి పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకొవాలని తహసిల్దార్ కోరారు.

# చేనేతకు కేంద్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం

- బడ్జెట్ సవరణ చేసి రూ.20 వేల కోట్లు కేటాయించాలి
- ఏపీ చేనేత కార్మిక సంఘం డిమాండ్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** 2026 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.53 లక్షల 47 వేల కోట్ల బడ్జెట్‌లో చేనేత రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం తీవ్రంగా ఖండించింది. జౌళి శాఖకు మొత్తం రూ.5,272 కోట్లు కేటాయించగా, అందులో చేనేతకు కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమైన నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ విషయాలు వెల్లడించారు. 2025 బడ్జెట్‌తో పోలిస్తే ఈ ఏడాది బడ్జెట్ మొత్తం రూ.3 లక్షల కోట్లకు పైగా పెరిగినప్పటికీ, చేనేత రంగానికి కనీసం ఆదామాషా పద్ధతిలోనైనా నిధులు పెంచాలన్న ఆలోచన కూడా లేకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 35 లక్షల మగ్గాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయని, చేనేత పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి సుమారు 8 కోట్ల మంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో చేనేత పరిశ్రమను కాపాడుతామని వాగ్దానాలు చేసిన ప్రభుత్వం, ప్రస్తుతం కార్మికులు ఉపాధి లేక, సరైన మజూరి అందక ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురవుతున్నా పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం బడ్జెట్‌లో 0.5 శాతం అయినా చేనేత రంగానికి కేటాయించి ఈ పరిశ్రమను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ చేనేత పరిశ్రమ భారతదేశంలో ఉందన్న విషయమే కేంద్ర పాలకులకు గుర్తు రానట్టుగా వ్యవహరించడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. ఈ బడ్జెట్‌ను ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొంటూ బడ్జెట్‌ను వెంటనే సవరించి చేనేత రంగానికి కనీసం రూ.20 వేల కోట్లు కేటాయించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని పిల్లలమర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# అంబటి పై 16 కేసులు నమోదు



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తీవ్ర దూషణలు చేసిన వైకాపా నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై రాష్ట్రవ్యాప్తంగా 16 క్రిమినల్ కేసులు నమోదయినాయి. వాటిలో ఎక్కువగా పోలీసులను దూషించారు అనే విషయంపై కేసులు నమోదు కావటం గమనార్హం. ఆదివారం సాయంత్రం అంబటిపై తెలుగు మహిళలు పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి, తమపై కూడా దాడి చేసిన అతని అనుచరులపై కూడా కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము అంబటి ఇంటి వద్దకు వెళ్ళగా కర్రలు, రాళ్లతో వైకాపా నాయకులు దాడి చేసినట్లు సి ఐ గంగా వెంకటేశ్వర్లుకు వివరించారు. కొందరు మహిళలను కులం పేరుతో దూషించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో అంబటి రాంబాబు పై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఎం చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు చేసినట్లు టిడిపి రీసెర్చ్ కమ్యూనికేషన్ కమిటీ సభ్యులు తోపురి గంగాధర్ పాతర్ల రమేష్ లు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం రాత్రి అంబటి కి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ని న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. రాత్రి 11.25 గంటల సమయంలో ఈనెల 13 వరకు రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయమూర్తి జీ స్రవంతి ప్రకటించారు. తనను రాజమహేంద్రవరం జైలుకు పంపాలని రాంబాబు కోరగా... అతని కోరిక మేరకు న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ధూళిపాలా

### రైతు కుటుంబాలు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలో జిడిసియంయస్ నూతన కార్యాలయం ను గోడౌను ప్రారంభించారు. ఈ కార్యక్రమ నికి ముఖ్య అతిథి గా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాల. నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ధూళిపాల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు కుటుంబం ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

### ఆధునిక వ్యవసాయానికి డ్రోన్ సాంకేతికత

వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా యువ రైతులకు డ్రోన్లను అందజేస్తూ ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పురుగు మందుల పిచికారీ, ఎరువుల పంపిణీ, పంటల పర్యవేక్షణ వంటి పనుల్లో డ్రోన్ సాంకేతికత రైతులకు సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేస్తోందన్నారు.

### సాగునీటి సదుపాయాల మెరుగుపరుస్తాం

ఈ వేసవిలో కాలువల పూడికతీత, అభివృద్ధి పనులను పూర్తి చేసి సాగునీటి సరఫరాను మెరుగుపరుస్తామని అన్నారు. నీటి నిర్వహణ సక్రమంగా ఉంటేనే రైతుకు పూర్తి లాభం అందుతుందని, అందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలిపారు.

### భూముల రీసర్వే పారదర్శకతకు ప్రాధాన్యత

రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహిస్తూ రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మన పొన్నూరు నియోజకవర్గశీ లో రిసర్వ్ జరిగే గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. భూ వివాదాలు తగ్గించేందుకు సాంకేతిక ఆధారిత వ్యవస్థను తీసుకొచ్చామని చెప్పారు. గతంలో ప్రభుత్వ సొమ్ముతో వ్యక్తిగత ప్రచారానికి జగన్ ఫోటోలు ముద్రించి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాజముద్రతో, స్కానర్ సదుపాయంతో, మొబైల్ ఫోన్‌లోనే భూమి వివరాలు తెలుసుకునే విధంగా ఆధునిక పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, వడ్రాణం మార్కండేయ బాబు , జి డి సి ఎం ఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు , జి డి సి ఎం ఎస్ డెవలప్మెంట్ మేనేజర్ హరిగోపాలం, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం లో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నది : అంబటి మురళీకృష్ణ






**పొన్నూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో కూటమి నాయకులు చేస్తున్న అరాచకాల పై పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ ఫిర్యాదు చేయడం జరిగింద. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని కూటమి నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ఇటీవల దర్యాప్తు సంస్థలు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారించిన నేపథ్యంలో హిందువుల మనోభావాలను కించపరిచిన కూటమి నేతల పైన వాస్తవలు వెలుగులోకి రావడంతో దిక్కుతోచని కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలను పెడుతూ, ఆ ఫ్లెక్సీలపై రాష్ట్ర వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫోటో మాజీ టీటీడీ ఛైర్మన్లు వై.వి. సుబ్బారెడ్డి, , భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలను వేసి ఇంకనూ ఆరోపణలను ఆపాదిస్తూ ఉన్నారు అని. కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఇటీవల దేవాలయాలలో పూజలు చేసి దేవుని ప్రార్థించడం జరిగిందన్నారు. అయిన కూడా వాళ్ళ మనస్సు మరింత నీచమైన ఆలోచనలను కొనసాగిస్తూ, దాడులకు తెగబడుతూ అంబటి రాంబాబు, జోగి రమేష్, భూమన కరుణాకర్ రెడ్డి, విడదల రజిని, బ్రహ్మనాయుడు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించడానికి, మరొపక్క వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారని అన్నారు. పొన్నూరు పట్టణ పోలీసు స్టేషన్‌లో ముఖ్యమంత్రి కూటమి నేతలు చేసిన అబద్ధపు ఆరోపణలపైన, పోస్టర్లపైన ఎవరి పేరు లేని వైనం, ప్రింటింగ్ సంస్థ పేరు లేకపోవడం, ఎవరు ఈ ఫ్లెక్సీలను ఆయా ప్రదేశాలలో ఏవరు ఏర్పాటు చేశారో తెలియని పరిస్థితులలో అబద్ధపు ప్రచారం చేసిన కూటమి నేతలపైన, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చింతలపూడి. మురళీకృష్ణ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పలగాని. రమేష్, మండల మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు రుద్రపాటి. ఆదిశేషులు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు షేక్ నాజర్, పలు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబా మందిరం వార్షికోత్సవానికి సర్వం సిద్ధం

- 70 వేల మంది భక్తులకు అన్నదానానికి ఏర్పాట్లు
- ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం వెల్లడి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గం లోని పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏడాది దాదాపు లక్ష మంది పైగా భక్తులు సాయిబాబాను దర్శించుకునేందుకు వస్తారని ఆలయ నిర్వహణ కమిటీ చైర్మన్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు. సోమవారం సాయంత్రం పెదవడ్లపూడి సాయి మందిరం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుండి బాబాకు అభిషేకాలతో పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 9 గంటలకు బాబాకు అన్నాభిషేకం నిర్వహిస్తామని తరువాత భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తామని చెప్పారు. దాదాపు వేయి మంది రేయింబవళ్లు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పలువురు భక్తులు విరాళాలుగా కూరగాయలు, ఇతర సరుకులు అందించారని పాతూరి నాగభూషణం చెప్పారు. అన్న ప్రసాద వితరణ కోసం వంటలు ప్రారంభించారు. పాతూరి నాగభూషణం స్వయంగా పాకశాల వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. అన్న ప్రసాద ప్రాంగణం పక్కనే



సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ శాస్త్రీయ నృత్యాలు, సంగీత విభావరి, హాస్య లఘు నాటికలు, సినీ డూప్స్ నృత్యాలు ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా పిల్లల కోసం వివిధ రకాల రంగులరాట్నాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం మీద పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని పాతూరి నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబాను దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని పాతూరి నాగభూషణం విజ్ఞప్తి చేశారు.

# ముందుకు నడిపించేది క్రమశిక్షణ మాత్రమే

- విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లవరపు సూర్యతేజ (ఐఆర్ఎంఎస్)
- విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన బాల మహోత్సవ్ 2026






**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రేరణతో మనం లక్ష్యం వైపుగా మొదటి అడుగు వేసినప్పటికీ.. మనల్ని నిరంతరం గమ్యం వైపుగా ముందుకు నడిపించేది క్రమశిక్షణ మాత్రమేనని విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లవరపు సూర్యతేజ (ఐఆర్ఎంఎస్) వివరించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి రెండో ఎడిషన్ "విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే26" వేడుకలు మూడో రోజు సోమవారం ఘనంగా ముగిశాయి. క్రీడా మైదానాల నుంచి సాంస్కృతిక వేదికల వరకూ ఎక్కడ చూసినా విద్యార్థుల ఉత్సాహం, కేరింతలు, చప్పట్ల శబ్దాలతో యూనివర్సిటీ ప్రాంగణం కళకళలాడింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ బాల మహోత్సవ్‌లో క్రీడలు, కళలు, సాహిత్యం, సాంస్కృతిక విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరి మనసులను దోచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి రెండో ఎడిషన్ "విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే26" గెజిట్ పుస్తకాలను ఆవిష్కరించారు. వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ.5 లక్షల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లవరపు సూర్యతేజ మాట్లాడుతూ తాను 8వ తరగతిలోనే ఐఏఎస్ కావాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నానని తెలిపారు. అప్పటి నుంచి ఆ దిశగా నిరంతరంగా కృషి చేశానని, లక్ష్యం స్పష్టంగా ఉంటే మార్గం కూడా స్పష్టంగా కనిపిస్తుందని విద్యార్థులకు సూచించారు.క్రీడల విషయంలో నిరంతర సాధన ఉంటే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని విజ్ఞాన్స్ వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ అన్నారు.

## విజ్ఞాన్ బాల మహోత్సవ్ 2026 విజేతలు

రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 50 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు.

## అండర్17 మహిళల విభాగం

వాలీబాల్ : విజేత జీఆర్‌సీఆర్‌కే హైస్కూల్ ( పెదకూరపాడు), రన్నరప్ పీఎం శ్రీ స్కూల్ (కేవీఎస్ఏపీ), కబడ్డీ : విజేత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ (బాపట్ల), రన్నరప్ తిరుమల ఆక్స్‌ఫర్డ్ ( పిడుగురాళ్ల), చెస్ : విజేత బోయనపల్లి కుందన ( చాణుక్య హై స్కూల్), రన్నరప్ సీహెచ్ దివ్య ( ఓక్ బ్రిడ్జ్)

## అండర్17 బాలుర విభాగం

బాస్కెట్‌బాల్ : విజేత ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్, రన్నరప్ జడ్పీహెచ్ఎస్ (శేకూరు), కబడ్డీ: విజేత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ (బాపట్ల), రన్నరప్ తిరుమల ఆక్స్‌ఫర్డ్ ( పిడుగురాళ్ల) ,100 మీటర్లు: విజేత ఎస్‌కే మక్బుల్ హుస్సేన్ ( ఏఆర్ఎస్ఆర్ఎం హై స్కూల్), రన్నరప్ పీ.మనోజ్ ( ఏఆర్ఎస్ఆర్ఎం హై స్కూల్), 800 మీటర్లు: విజేత ఎస్‌కే మక్బుల్ హుస్సేన్ ( ఏఆర్ఎస్ఆర్ఎం హై స్కూల్), రన్నరప్ బీ.నాగ మణికంఠ ( ఏపీఆర్ఎస్ స్కూల్, రాజంపేట), 4"100 మీటర్లు రిలే : విజేత ఏఆర్ఎస్ఆర్ఎం హై స్కూల్, రన్నరప్ ఏపీఆర్ఎస్ స్కూల్, రాజంపేట, లాంగ్‌జంప్: విజేత పీ. ప్రదీప్ కుమార్ ( ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్), రన్నరప్ పీ. దేవ కుమార్ (సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్), షాట్‌పుట్ : విజేత బీ. అశ్విన్ ( జడ్పీహెచ్ఎస్, గూడవర్రు), రన్నరప్ ఎం. నాగ అజయ్ ( ఎంపీ జడ్పీహెచ్ఎస్, పిడుగురాళ్ల)..

వందకుపైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు బాల మహోత్సవ్‌లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ స్కూల్స్ నుంచి విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు , ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబటి వ్యాఖ్యలను సమర్ధించడం సిగ్గుచేటు



**వినుకొండ మేజర్ న్యూస్:** వైసీపీ నాయకుల తీరును ఖండించిన టిడిపి నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు చేసిన నీచ వ్యాఖ్యలను వినుకొండ వైసీపీ నాయకులు సమర్ధించడం సిగ్గుచేటని టిడిపి నాయకులు పల్లె మీసాల దాసయ్య, పత్తి పూర్ణ, బీసీ సెల్ నాయకులు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. సోమవారం సాయంత్రం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇస్తే, భక్తుల మనోభావాలను వైసీపీ దెబ్బతీసింది అంటూ రాష్ట్రవ్యాప్తంగా భక్తులు పెక్సీలు వేయడం జరిగిందన్నారు. జీర్ణించుకోలేని వైసీపీ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడం దుర్మార్గమన్నారు. లడ్డులో నెయ్యి కల్తీ జరగలేదని వైసీపీ నేతలు నిరూపించగలరా అని ప్రశ్నించారు. చేసిన మోసాలను, దుర్మార్గాలను కప్పిపుచ్చుకునేందుకు వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ చేయడం అత్యంత హేయమన్నారు. అసభ్య పదజాలంతో సీఎం చంద్రబాబు నాయుడు పై అంబటి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా చేశారన్నారు. అటువంటి నీచమైన అంబటిని వినుకొండ లో వైసీపీ నాయకులు సమర్థిస్తూ మాట్లాడటం సిగ్గుమాలిన చర్యగా ఉందన్నారు. వైసిపి రాజకీయ పార్టీనా? లేక రౌడీల పార్టీనా అనడంలో సందేహం లేదన్నారు. రాజకీయాన్ని కలుస్తాం చేస్తూ కవింపు వ్యాఖ్యలు, బూతులతో వైసిపి గొడవలు సృష్టిస్తుందని అన్నారు. సభ్యత, సమస్కారం లేకుండా నోటికొచ్చినట్లు దూషణకు పాల్పడిన అంబటి గతే ఆ పార్టీలో వ్యక్తిగత విమర్శలు చేస్తూ కవింపు చర్యకు పాల్పడుతున్న వ్యక్తులకు పడుతుందని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో దౌర్జన్యాలు, దోపిడీలు, దుర్మార్గాలు చేయటంలోనే ప్రజల 11 సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పిన సిగ్గు రాలేదన్నారు. వినుకొండలో వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు చేస్తున్న వైసీపీ నాయకులు పద్ధతి మార్చుకొని వ్యవహరించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు బొంకురి రోశయ్య, రియల్ ఎస్టేట్ జానీ తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి 1,25,667 రూ ల విరాళం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇస్సాపాలెం లోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం ఇస్స పాలెం వాస్తవ్యులు కందుల శివాయమ్మ కుమారుడు కందుల వెంకట కోటేశ్వరరావు ధర్మపత్ని సునీత కుమారుడు కేశవ పవన్ 1,25,667/- రూల నగదుని ఆలయ కార్యనిర్వహణాధికారిని నల్లబోతు మాధవి కి అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లబోతు మాధవి మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి తమ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## మచ్చలేని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**వినుకొండ మేజర్ న్యూస్:** దేశ రాజకీయ చరిత్రలో మచ్చలేని ఏకైక ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో చంద్రబాబు నాయుడుకి క్లీన్ చిట్ ఇవ్వడం ఆయన మచ్చలేని వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. ఐదేళ్ల పాలనలో అవినీతి అక్రమాలు దోపిడీలే పరమావధిగా పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి కుట్రపూరితంగా చంద్రబాబు నాయుడు ని జైల్లో నిర్బంధించి పైశాచిక ఆనందం పొందారని, నిరుద్యోగ యువతకు స్కిల్స్ నేర్పించి వారి జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా ఉద్యోగాలు సంపాదించేలా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ని తీసుకొస్తే స్కామ్ అంటూ వైసీపీ చేసిన దుష్ప్రచారం అవాస్తమని నిరూపితం కావడం శుభ పరిణామం అన్నారు జీవి.

## కారు - ఆటో ఢీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద గౌతమ బుద్ధ రోడ్డుపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. గుంటూరు వైపు నుంచి విజయవాడ వైపు వెళుతున్న కారును విజయవాడ వైపు నుండి గుంటూరు వైపు ఉల్లిపాయల లోడుతో వెళుతున్న ట్రాలీ ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులు తృటిలో ప్రాణాలతో బయట బయటపడ్డారు. పట్టణ పోలీసులు ఘటన ప్రదేశానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## బడ్జెట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు 41 వ డివిజన్ అడవి తక్కెళ్ళపాడు,జిల్లా పరిషత్ పాఠశాల మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల నందు దీర్ఘకాలిక పురోగతిని కాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, బడ్జెట్ యొక్క విశిష్టతపై విద్యార్థులకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ...దీర్ఘకాలిక లక్ష్య సాధనలో మూడు కర్తవ్యాల అంశాలతో అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటున్న కేంద్ర బడ్జెట్ గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2047 సాధనలో బడ్జెట్ ఎలా ఉపయోగపడుతుంది అన్న అంశంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. బడ్జెట్లో ముఖ్యమైన మరియు మౌలిక అంశాలు, వాటి ప్రభావం భవిష్యత్తుపై ఎలా ఉంటుంది, వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలను విద్యార్థులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ స్మిత పద్మజ, కూటమి నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా జేఎస్ఆర్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా మంగళగిరి పట్టణానికి చెందిన జంజనం వెంకట సాంబశివరావు(జేఎస్ఆర్)ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని తన కార్యాలయంలో సోమవారం వెంకట సాంబశివరావుకు జగ్గారపు నియామక పత్రాన్ని అందజేశారు. జేఎస్ఆర్ ప్రస్తుతం అమరావతి టైలర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, ఆల్ ఇండియా భవాని చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు, మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా జేఎస్ఆర్ మాట్లాడుతూ జిల్లాలో సంఘం ను గ్రామస్థాయి వరకు బలోపేతం చేసి, సంఘం అభివృద్ధి కృషి చేస్తామన్నారు. జిల్లా లో పద్మశాలీల సమస్యలపై పోరాడి చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. జేఎస్ఆర్ ను సంఘం మాజీ అధ్యక్షులు మునగపాటి వెంకటేశ్వరరావు, పద్మశాలియ నాయకులు మునగాల నాగేశ్వరావు, బుద్దంటి రవి కిరణ్, కొల్లి బాబురావు, నందం యశోద బాబు తదితరులు అభినందించారు.